## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన వోల్వో బస్సు

మూసాపేట, నవంబర్ 8 : ఆర్టీసీ బస్సును వోల్వోబస్సు ఢీకొట్టిన ఘటన లో ఐదుగురికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శుక్రవారం రాత్రి మహబూబ్‌నగర్ నుంచి వనపర్తికి వెళ్తున్నది. మార్గమధ్యలో మూసాపేట మండలంలోని జానంపేట జాతీయ రహదారి చక్రాపూ ర్ స్టేజీ వద్ద హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న వోల్వో బస్సు ఢీ కొట్టడడంతో రెండు బస్సులు ధ్వంసమయ్యాయి. ప్రమాదంలో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయన్నారు.

## ఏటీఎం కార్డు మార్చి రూ.37వేలు డ్రా

మహబూబ్‌నగర్, నవంబర్ 8 : ఏటీఎం కార్డు ఏమార్చి రూ.37వేలు డ్రా చేసిన ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు మహబూబ్‌నగర్ టూటౌన్ సీఐ ఎజాజ్‌అహ్మద్ శుక్రవారం తెలిపారు. వికారాబాద్ జి ల్లా కుల్కచర్ల మండలం మెట్టుతండా, చాకాయిపల్లికి చెందిన కడావత్ రాజు గత నెల 29వ తేదీన న్యూటౌన్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద తనఖాతాలో డబ్బులు డ్రా చేసేందుకు వెళ్లాడు. ఎలా డ్రా చేయాలో తెలియక అక్కడే ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని అడుగగా, అతను రాజు ఏటీఎం నుంచి రూ.3వేలు డ్రా చేసి ఏటీఎం కార్డును మార్చి ఇచ్చి వెళ్లాడు. కొంత సమయం తర్వాత రాజు ఖాతా లో ఉన్న రూ.37వేలు డ్రా అయినట్లు మేసేజ్ వచ్చింది. శుక్రవారం పో లీసుల ను ఆశ్రయించగా, కేసునమోదు చేసినట్లు సీఐ తెలిపారు

# కంఠమహేశ్వరస్వామి ఆలయానికి భూమిపూజ

పాలమూరు, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో శ్రీ సూరమాంబ కంఠమహేశ్వర స్వామి ఆలయ భూమిపూజ మ హోత్సవానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సతీసమేతం గా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి ఆలయా న్ని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌ డ్, కౌన్సిలర్, అర్చకులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దంపతులు



తలబడుతున్న మహబూబ్‌నగర్,రంగారెడ్డి జట్లు

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో శుక్రవారం రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈనెల 8నుంచి 10వ తేదీ వరకు ఎస్‌జీఎఫ్ జూనియర్ స్థాయి 68వ అండర్–19 బాలబాలికల పోటీల ను డీఐవో కౌసర్ జహాన్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పాపిరెడ్డి ప్రారంభించారు. మొదటిరోజు హోరాహోరి పోరులో పా లమూరు బాలబాలికల జట్లు శుభారంభాన్ని అందించా యి. బాలురవిభాగంలో మహబూబ్‌నగర్ ఖమ్మంపై గె లుపొందింది. రంగారెడ్డి జట్టు అదిలాబాద్ జట్టుపై గెలుపొందగా, హైదరాబాద్ వరంగల్ జట్టుపై, కరీంనగర్ మె దక్‌పై గెలుపొందాయి. బాలికల విభాగంలో మహబూబ్‌నగర్ రంగారెడ్డిపై గెలుపొందింది. కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, ఫారుఖ్, ముకారమ్, హైదర్‌అలీ పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

మహబూబ్‌నగర్, నవంబర్ 8 : రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘ టన శుక్రవారం చోటుచేసుకున్న ది. రైల్వే ఎస్సై సయ్యద్ ఆక్బర్‌పా షా కథనం ప్రకారం.. పట్టణంలోని టీడీగుట్ట రైల్వేగేట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి(35) శుక్రవారం రైలుకిందపడి మృతిచెందాడు. రైల్వే ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జనరల్ దవాఖానకు తరలించారు.























